

బైబిల్ ను తెరవడం - హృదయములను తెరచుటయే

మోనికా – పోలాండ్

మోనికా ఎడ్వెంటిస్ట్ స్కూల్లో బోధించాలని ఎప్పుడూ అనుకోలేదు. 2022లో అనుకోకుండా ఒక వివాహ కార్యక్రమంలో జరిగిన ఒక సంభాషణ ద్వారా ఎడ్వెంటిస్ట్ స్కూల్ కు ఆమె ప్రయాణం మొదలైంది.

"కొంపాస్" ఎడ్వెంటిస్ట్ స్కూల్లో ప్రైమరీ తరగతులకు చరిత్ర పాఠ్యాంశాలను బోధించగలరా అని మోనికాను అడిగారు. అందుకు ఆమె ఖచ్చితంగా జవాబు చెప్పలేకపోయింది, కానీ చరిత్ర పాఠ్యాంశము పట్ల గాఢమైన ప్రేమ ఆమె కలిగి ఉంది. హోమ్ స్కూలింగ్ ద్వారా సొంత పిల్లలకు, ఇతర కుటుంబాలకు విద్యను అందించిన అనుభవం ఆమె కలిగి ఉన్నారు. ఆమె స్కూల్లో చరిత్ర బోధించడానికి అంగీకరించింది. "పాఠ్య ప్రణాళిక నుండి ఏమి బోధించాలో నాకు తెలుసు. మరియు పిల్లలు ఏమి నేర్చుకుంటారో కూడా నాకు తెలుసు" అని మోనికా చెప్పారు.

నేడు, మోనికా 4 నుండి 8 తరగతుల వరకు చరిత్రను బోధిస్తున్నారు. ఆమె 5 మరియు 6 తరగతులకు ముఖ్యమైన ఉపాధ్యాయురాలుగా కూడా ఉంటున్నారు. ఆమె విద్యార్థులతో చక్కగా కలిసిమెలిసి ఉంటూ వారి గురించి బాగా తెలుసుకొని బోధిస్తున్నారు. చరిత్రతో పాటు ఆమె విద్యార్థులకు పోలిష్ భాష కూడా నేర్పుతుంది. ఆమె తరగతి సాధారణమైనది కాదు, అది విలక్షణమైనది. ఆమె తరగతిలోని విద్యార్థులు ఎడ్వెంటిస్ట్, క్యాథలిక్, కాల్వినిస్ట్, నాస్తిక, బౌద్ధ, హరే కృష్ణ మొదలగు అనేక రకాల నేపథ్యాలు మరియు విశ్వాసాల నుండి వచ్చినవారు . కొందరు పునర్జన్మ గురించి బహిరంగంగా మాట్లాడుతుంటారు. ఇది కొంతమంది ఉపాధ్యాయులను భయపెట్టేలా ఉంటుంది, కానీ మోనికా మాత్రం ఏమాత్రం ఆందోళన చెందదు.

"మీరు ముందుకు సాగండి," అని వారితో ఆమె చెప్పింది.

ఆమె తొలిసారిగా ప్రధాన ఉపాధ్యాయురాలిగా ఆ తరగతిలో అడుగుపెట్టిన వెంటనే, బైబిలు సమయాన్ని అర్థవంతంగా నిర్వహించడం ఒక సవాలుగా ఉండవచ్చని ఆమె గుర్తించింది.

విద్యార్థులు మొదట బైబిల్ ను నమ్మవలసిన అవసరం ఉంది. కాబట్టి, ఆమె తన బైబిలు తరగతిని అందరికి తెలిసిన కథలతో కాకుండా ప్రశ్నలతో ప్రారంభించింది. దాదాపు ఒక నెల రోజుల పాటు, బైబిలు ప్రాధాన్యత, ఎలా బైబిలు గ్రంథం తనను తాను కాంతిగా , సత్యంగా, ఒక సజీవ వాక్యం గా వర్ణించబడినది అని వివరించారు. విద్యార్థులు ప్రతిరోజూ బైబిల్ వచనాలను సొంతంగా చదవడం మరియు పోల్చడం ద్వారా అన్వేషించి, బైబిల్ గ్రంథం ఏమి బోధిస్తున్నదో తెలుసుకున్నారు."మేము బైబిల్‌ను ప్రతి రోజు చదువుతాము. అంతేకాకుండా, మేము బోధించే విషయాలన్నీ బైబిలు లేఖనాల నుండే వచ్చాయని ఎప్పుడూ స్పష్టంగా తెలియజేస్తాము."అని మోనికా వివరించింది.

ఆమె ఎప్పటికీ మర్చిపోలేని ఒక సంఘటన జరిగింది. స్కూల్ ప్రారంభమైన మొదటి రోజున, ఆమె ఆ రోజుకు సంబంధించిన కార్యక్రమాల గురించి వివరిస్తుండగా ఒక పిల్లవాడు బాలుడు చేయి పైకి ఎత్తి,"చర్చిని నమ్మకుండా దేవునిని నమ్మడం సాధ్యమేనా?" అని అడిగాడు.

ఇది అంత సులభమైన ప్రశ్న కాదు. మోనిక ఇంటికి వెళ్లి దాని గురించి చాలా సేపు ఆలోచించింది. చివరగా, ఆమెకు ఏమి సమాధానం చెప్పాలో తెలిసింది." అవును, నేను కూడా చాలా సంవత్సరాలు అలాంటి వ్యక్తిగా ఉన్నాను" అని ఆమె ఆ పిల్లవాడికి చెప్పింది.

ఆ సమాధానం మరింత లోతైన భావం అర్థం చేసుకొనుటకు దారి తీసింది. మోనికాకు సందేహం అంటే ఏమిటో తెలుసు, ఎందుకంటే ఆమె దానిని అనుభవించింది. మతాన్ని బహిరంగంగా ఎగతాళి చేసే నాస్తికుడైన తండ్రి పెంపకంలో పెరిగింది. తండ్రి పై ఉన్న ప్రేమతో, ఆమె ఆయన అభిప్రాయాలను అంగీకరించింది. యవ్వన ప్రాయం లో, విశ్వాసం ఒక భ్రమ అని ఆమె నమ్మింది. ఒక ప్రశాంతమైన సాయంత్రం తాను నమ్మినది అంతా మారిపోయింది.

పదహారేళ్ల వయసులో ఒక రాత్రి తన బల్ల వద్ద ఒంటరిగా కూర్చుని, ఆమె ప్రపంచం గురించి మరియు అది ఎలా పనిచేస్తుందోనని ఆలోచించడం ప్రారంభించింది. "ఇది దానంతట అదే జరిగి ఉండదు," అని ఆమె గ్రహించింది. ఆ చీకటిలో, " సర్వశక్తిమంతుడైన దేవుడు ఉంటే, నాకు ప్రత్యక్షమవ్వాలి" అని తన మొదటి ప్రార్థన చేసింది.

ఆ ప్రార్థనకు దేవుని నుండి సమాధానాలు నెమ్మదిగా వచ్చాయి. పుస్తకాలు,

స్నేహాలు మరియు ఊహించనివి ఎదురుపడ్డాయి. ఆమె తన మొదటి బైబిల్ కొనుగోలు చేసింది. కానీ దానిని చదవకుండా ఒక షెల్ఫ్‌లో ఉంచింది. తరువాత, స్నేహితుల ద్వారా విశ్వాసాన్ని కనుగొనెను.

పోలాండ్ లో కమ్యూనిజం చివరి సంవత్సరాలలో , ఆమె సమావేశాలకు హాజరు కావడం, ప్రశ్నలు అడగడం మొదలుపెట్టారు,మరియు ఆమె బైబిలు లేఖనాలు చదవడం మొదలుపెట్టింది. కొన్ని చర్చలు మధ్యలోనే ముగిసి పోయాయి.కొంతమంది సత్యంతో కలగలిసిన తప్పిదాలను బయటపెట్టారు. కానీ ఒక విషయం స్పష్టమైంది: బైబిల్‌ను నమ్మారు, మరియు యేసు నిజమైనవాడని తెలుసుకున్నారు.

చివరికి, మోనికా వార్సాలో జరిగిన ఎడ్వెంటిస్ట్ సువార్త సమావేశాలకు హాజరయ్యారు. ఆమె ఎన్నడూ లేని విధంగా బైబిల్ బోధనలను నేర్చుకుంది. చివరగా, ఆమె హైస్కూల్ పరీక్షలు పూర్తయిన తర్వాత,జూన్ నెలలోని ఒక రోజున ఆమె బాప్తిస్మం పొందింది.ఆ ఆధ్యాత్మిక ప్రయాణం ఆమె జీవితాన్ని తీర్చిదిద్దింది. అది ఆమె బోధనను కూడా మెరుగుపరిచింది."విద్యార్థులు కఠినమైన ప్రశ్నలు అడిగినప్పుడు, "నేను అక్కడ ఉన్నాను." కానీ నేను భయపడలేదు, " అని మోనికా చెప్పింది. నేడు, ఎడ్వెంటిస్ట్ పిల్లలు బైబిలు ప్రాథమిక బైబిల్ కథలను కంఠస్థం చేసినట్లు, ఆమె విద్యార్థులలో చాలా మందికి, బైబిల్ కథలు తెలియదు.

మోనికా ఆ కథలను వారికి స్పష్టంగా ,సున్నితంగా పరిచయం చేస్తుంది, కొన్నిసార్లు "నా బైబిల్ స్నేహితులు"అనే పుస్తకాలు,మోనికా ఉపయోగిస్తుంది.బైబిల్ గ్రంథం వారి విశ్వాసం యొక్క పునాది.ఆమె తరగతి గదిలో విశ్వాసం ఎప్పుడూ బలవంతంగా చేయబడదు.అది స్పష్టంగా, స్థిరంగా మరియు ప్రేమగా అందించబడింది.

మీ 13వ సబ్బాతు కానుకలద్వారా సమర్పణ అవుతుంది. కొంపాస్ స్కూల్ లో పెద్ద ప్రభావాన్ని చూపండి, 200 చదరపు మీటర్లు (2,153 చదరపు అడుగులు) విస్తరణకు వీలు కల్పించడం ద్వారా స్కూల్ ను విస్తరించడానికి వీలవుతుంది. అభివృద్ధి చెందుచున్న ఈ స్కూల్ కు కావలసిన అదనపు స్థలానికి సహాయం చేసినందుకు మీకు మా కృతజ్ఞతలు.